విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

విద్యార్థులకు పోషకాహారం అందించాలి

జనగామ రూరల్, డిసెంబర్ 14 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. శనివారం మండలం పెంబర్తిలోని జ్యోతిబాపూలే పాఠశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపును అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నయాబ్ తహసీల్దార్ రాజేశ్‌రెడ్డి, ఏసీఎంవో శ్రీరాములు ప్రారంభించారు. డైట్ మెనూ బోర్డును, హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరించారు. పాఠశాలలోని వంటగది, డైనింగ్ హాల్, టాయ్‌లెట్స్, తాగునీటి వసతిని పరిశీలించారు. అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లచ్చిరాంనాయక్, స్టాఫ్ కార్యదర్శి వాసు, ఉపాధ్యాయులు రతన్ సింగ్, సరోజన, జయరాం, రాములు, రాజయ్య, వీరన్న, సారయ్య, నరమేశ్వర్, ఉపేందర్, శత్రు, స్వరూప, ఏఎన్ఎం స్వాతి, హెచ్‌డబ్ల్యూవో హరిచంద్ పాల్గొన్నారు.

నెల్లుట్లలో పల్లెప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న శైపుల్లా

వనాల సంరక్షణ అందరి బాధ్యత

లింగాలఘనపురం, డిసెంబర్ 14 : వనాల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పీఆర్ఆర్‌డీ స్పెషల్ కమిషనర్ శైపుల్లా అన్నారు. మండలంలోని నెల్లుట్ల పల్లెప్రకృతి వనం, నర్సరీ, వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురవాలంటే అటవీ విస్తీర్ణాన్ని పెంచాలన్నారు. గ్రామాల్లో వైకుంఠధామాన్ని, నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్యాంకర్, ట్రాలీలను అందించామన్నారు. తడి, పొడి చెత్తను గ్రామ పంచాయితీ సిబ్బందితో ఎప్పటి కప్పుడు సేకరిస్తూ డంపుల్లోకి తరలిస్తూ గ్రామాలను సుందరంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో వసంత, ఎంపీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబాన్ని పరామర్శిస్తున్న శివరాజ్ యాదవ్

మృతుడి కుటుంబానికి మార్కెట్ చైర్మన్ పరామర్శ

జనగామ రూరల్, డిసెంబర్ 14 : మండలంలోని సిద్దెంకికి చెందిన పయ్యావుల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని శనివారం పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు గాజుల రాజుయాదవ్, నరేశ్ యాదవ్, మడిపల్లి బాబు, ప్రకాశ్ యాదవ్, వడ్లకొండ భిక్షపతి, బీదని శివకుమార్, ప్రవర్ధన్, పబుద్విరాజు యాదవ్, రాజశేఖర్, అరవింద్, గోదల కనకరాజు, శ్రీశైలం, శ్రీను, ఐలయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో 10 జీపీఏ సాధించాలి

- క్రమశిక్షణతో విద్యార్థులు చదువులో రాణించాలి
- గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల తనిఖీలో ప్రజాప్రతినిధులు, అధికారులు

జఫర్‌గఢ్‌లో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తిలోని గురుకుల బాలికల పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న శైపుల్ల

జఫర్‌గఢ్/బచ్చన్నపేట/రఘునాథపల్లి/స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి, డిసెంబర్ 14 : సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా కోరారు. జఫర్‌గఢ్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో కామన్ మెనూను శనివారం వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 22 ఏళ్ల క్రితం జఫర్‌గఢ్‌లోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను తాను ప్రారంభించానని తెలిపారు. వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డైట్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచామన్నారు. దీనికనుగుణంగా విద్యార్థులకు వారంలో కొత్త మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అధికారులను ఆయన కోరారు. అమ్మాయిలు చదువును మధ్యలో ఆపేయొద్దన్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పండ్లు, కోడిగుడ్లు, మాంసం, చికెన్, రాగి జావ, పాలు తదితర పోషకాలతో కూడిన ఆహారం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, మార్కెట్ చైర్మన్ లావణ్యా శిరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, ఆర్డీవో డీఎస్ వెంకన్న, ప్రిన్సిపాల్ వరలక్ష్మీ, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

హాస్టళ్లలో భోజనం చేసిన అధికారులు

బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను శనివారం డీటీ ఫణికిశోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ రికార్డులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్ నరేందర్‌కు సూచించారు. సాయంత్రం ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలన్నారు. రఘునాథపల్లిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను తహసీల్దార్ మొహిసిన్ శనివారం పరిశీలించారు. హాస్టల్ పరిసరాలు, వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని అధికారులను కోరారు. డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపును వివరించారు. టెన్త్‌లో 10/10 ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. బీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

రఘునాథపల్లి హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ మొహిసిన్

గురుకుల పాఠశాలలో నూతన మెనూ

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ శివారులోని టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాలలో నూతన మెనూను శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని వసతి గృహాల పరిసరాలను, విద్యార్థినుల గదులు, ఆర్‌వో ప్లాంట్, వంటగది, సరుకులను ఆయన పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.

మెనూ పాటించకుంటే చర్యలు : శైపుల్లా

పాలకుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపును గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కమిషనర్ శైపుల్ల ప్రారంభించారు. అనంతరం వంట గదిని ఆయన పరిశీలించారు. శైపుల్లా మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు భోజనాన్ని అందించాన్నారు. ప్రిన్సిపాల్, సిబ్బంది వంటల రుచి చూశాకే అందించాలని ఆయన ఆదేశించారు. మెనూ పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆనంతరం డివైడర్‌లోని చెట్లను, ఉపాధి హామీ పనులను పరిశీలించి ఆసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ వసతి గృహంలో తహసీల్దార్ శ్రీనివాస్, కేజీబీవీలో ఎంపీడీవో ఆవుల రాములు డైట్ చార్జీలను ప్రారంభించారు. ఆయన వెంట డీఆర్డీవో ఎన్ వసంత, ఎంపీవో రవీందర్, ప్రిన్సిపాల్ స్వరూప, వార్డెన్ లక్ష్మీనారాయణ, బైరపాక నవీన, ఏపీవో అంబాల మంజుల, ఆర్ఐ రాకేశ్ ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్షలు

ఐదో రోజు కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిరసన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు (ఎస్ఎస్ఏ) కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళన కొనసాగుతున్నది. ఐదో రోజు మోకాళ్లపై నిలబడి వినూత్న తరహాలో చిన్న పిల్లలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. గత 18 ఏళ్ల నుంచి విద్యాశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చేపట్టిన నిరాహార దీక్షలకు మహాత్మా గాంధీ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు గంటా రవీందర్ హాజరై మద్దతు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు గతేడాది సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 19 వేల పైచిలుకు ఎస్ఎస్ఏ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల ప్రారంభానికి ముందు శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఎస్ఏ ఉద్యోగస్తుడు యాకయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సురేందర్, జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి దయాకర్ గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, ఎండబట్ల శ్రీనివాస్, అన్నపూర్ణ, రాణి, సుకన్య, రజిత, సునీత, జ్ఞానానందం, వెంకటేశ్వర్లు, రామచందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేశ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

'గోపా' జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : జనగామ పట్టణంలోని కెమిస్ట్ భవన్‌లో శనివారం గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మేకపోతుల ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బైరగోని శ్రీనివాస్, కోశాధికారిగా దూడల సంపత్, ఉపాధ్యక్షులుగా గూడ రాజబోసు, మాచర్ల ప్రభాకర్, బుడిగె కృష్ణమూర్తి, అంబటి అంజయ్య, బబ్బూరి శ్రీకాంత్, కార్యదర్శులుగా ఉపేందర్, కొయ్యడ శ్రీరామ్, బాలరాజు, అశోక్, చంద్రమౌళి, వెంకన్న, మోహన్, బాబు, సురేందర్, రామచంద్రం, రవిందర్, మల్లేశ్, రాంనర్సయ్య, చొక్కయ్య, కృష్ణను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా సిద్ధి మల్లయ్య, అంబటి రాజయ్య, రాములు, దూడల రమేశ్, విజయ్ కుమార్, అయిలయ్య, నాగరాజు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నా పరశురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి, చెక్కిళ్ల మధుసూదన్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సాధన కోసం గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

17న పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం

రఘునాథపల్లి, డిసెంబర్ 14: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఈ నెల 17న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వేముల బాలురాజు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు అధిక స్థానాల్లో పోటీ చేయాలని కోరారు. ఇందుకు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ నెల 17న ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో నిర్వహించే సమావేశానికి పద్మశాలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గజ్జల దామోదర్, జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, నాయకులు బండారి రాజ్‌కుమార్, పేరాల నాగభూషణం, కుమారస్వామి, తదతరులు పాల్గొన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేసిన డీసీపీ

కిచెన్, డైనింగ్ హాల్ పరిశీలన

కళాశాలలో మాట్లాడుతున్న రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల డీసీపీ రాజమహేంద్రనాయక్ శనివారం తనిఖీ చేశారు. కళాశాలలోని డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్‌ను డీసీపీ పరిశీలించి విదార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచిందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులను కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీ అనిల్ బాబు, అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్సై రాజేశ్ కుమార్, కళాశాల కోఆర్డినేటర్ వీరస్వామి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ధర్మకంచ మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన డైట్ మెనూ చార్ట్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఏసీపీ పార్థసారథి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశువులకు చికిత్స అందిస్తున్న వైద్యుడు శ్రీకాంత్

పశువుల్లో ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స

జనగామ రూరల్, డిసెంబర్14 : పాడి పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధుల నివారణ కోసం అందించే ఉచిత చికిత్సను రైతులు వినియోగించుకోవాలని మండల పశువైద్యుడు శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని సిద్దెంకిలో పాడి పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ మేలుజాతి సంపద పెంపొందించుకోవాలని, దూడలకు విధిగా నట్టల నివారణ మందులు వినియోగించాలని కోరారు. దూడలు మాత్రమే జన్మించే ఔషధం గోపాలమిత్రల వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం 60 పశువులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మడిపల్లి సుధాకర్‌గౌడ్, సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, గోపాల మిత్రలు హరి, నాగరాజు, పాలకేంద్రం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్, రామచంద్రం పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఎరుకలు ఐక్యంగా ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దేవరాయ సాయిలు

దేవరుప్పుల, డిసెంబర్ 14 : రిజర్వేషన్లు కొన్ని వర్గాలకే పరిమితమయ్యాయని, ఈ నేపథ్యంలో హక్కుల సాధనకు పోరాటమే మార్గమని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. మండలంలోని కడవెండిలో శనివారం సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు ఐదు వేల మంది ఎరుకలు ఉండగా సంక్షేమ ఫలాలు అందడం లేదన్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఐక్యంగా పోరాటం చేయాలని సాయిలు కోరారు. ఆదివాసీ స్వశక్తి కరుణ ద్వారా ఎరుకల మహిళలకు సంక్షేమ ఫథకాలలు అందించాలని, భూమి కొనుగోలు పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏలకవ్య ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుతాటి నర్సింహులు, సలహాదారుడు లింగాల మల్లయ్య, మండల కార్యదర్శి దేవరాయ భిక్షపతి, నాయకులు మానుపాటి వెంకటయ్య, బుగ్గయ్య, కూరాకుల మహేశ్, వెంకటయ్య, యాదయ్య, రాజు, వెంకన్న పాల్గొన్నారు.

రైలుకిందపడి చేనేత కార్మికుడి ఆత్మహత్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : జనగామ రైల్వే స్టేషన్‌కు సమీపంలోని వీవర్స్ కాలనీ వద్ద రైలు కిందపడి నేత కార్మికుడు కారంపూరి చంద్రమౌళి (45) ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం కాజీపేట జీఆర్పీ పీసీ నరేశ్ యాదవ్ విలేకరులకు తెలిపారు. మృతుడుకి భార్యాబిడ్డలున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. చంద్రమౌళి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

పెళ్లింట విషాదం

గుండెపోటుతో వరుడి తల్లి మృతి

రజిని(ఫైల్)

కాశీబుగ్గ, డిసెంబర్ 14: కాశీబుగ్గలో పెళ్లింట్లో విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. కాశీబుగ్గ మార్కెట్ రోడ్డులో గుర్రపు రజిని, సమ్మయ్య దంపతులు నివాసముంటున్నారు. రజిని గృహిణి కాగా, సమ్మయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు సుకీర్త్ పెళ్లి ఆదివారం ఉదయం గుంటూరు జిల్లాలో జరగనుంది. ఈ క్రమంలో శనివారం ఉదయం గుంటూరుకు వెళ్లేందుకు అందరూ సిద్ధమవుతున్న తరుణంలో వరుడి తల్లి రజిని(48) ఒక్కసారిగా గుండెపోటుతో మరణించింది. ఓ వైపు బంధువులు, కుటుంబ సభ్యులతో కళకళలాడుతున్న ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

యాకయ్య (ఫైల్)

సంపత్ (ఫైల్)

దేవరుప్పుల, డిసెంబర్ 14: జనగామ–సూర్యాపేట హైవేపై ధరావత్ తండా సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ నుంచి తిర్మలగిరి వైపు వస్తున్న మహేంద్రా వ్యాన్‌ను సూర్యాపేట నుంచి వస్తున్న టవేరా వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో వ్యాన్‌లో వస్తున్న మండలంలోని కామారెడ్డిగూడేనికి చెందిన మరిపల్లి యాకయ్య(46), తిర్మలగిరికి చెందిన వేదప్యాషన్స్ బట్టల దుకాణం నిర్వాహకుడు సూరనేని సంపత్(51) మృతి చెందారు. యాకయ్య హైదరాబాద్‌లో ఓ వేడుకకు హాజరై వస్తున్నాడు. సంపత్ హైదరాబాద్‌లో బట్టల బేరానికి వెళ్లి వస్తున్నారు. అర్ధరాత్రి బస్సులు లేకపోవడంతో వీరు వెనుక ట్రాలీలో ఎక్కారు. టవేరా వాహనంలో జనగామకు చెందిన కొందరు ప్రైవేటు పనిపై విజయవాడకు వెళ్లి వస్తున్నట్టు తెలిసింది. రెండు వాహనాలు ధరావత్‌తండా సమీపంలో ఢీకొనడంతో ఘటన జరిగింది. వ్యాన్‌లో ముందు సీట్లలో కూర్చున్న డ్రైవర్‌తో పాటు ముగ్గురికి, టవేరాలో ఉన్న మరో ముగ్గురికి గాయాలవగా చికిత్స కోసం ప్రైవేటు దవఖానలకు తరలించారు. మృతదేహాలకు జనగామలో పోస్టుమార్టం నిర్వహించి వారి గ్రామాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

కామారెడ్డిగూడెంలో విషాదం

కామారెడ్డి గూడేనికి చెందిన మరిపల్లి యాకయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానికంగా విషాదం అలముకుంది. విద్యాశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా యాకయ్య 15 ఏళ్లుగా పనిచేస్తున్నాడు. మృతదేహానికి మండల విద్యాధికారి కళావతి, ఎమ్మార్పీ సిబ్బంది నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని ఎంఈవో కళావతి, సిబ్బంది పరామర్శించి రూ. 15 వేలు ఆర్థిక సాయం అందించారు. యాకయ్యకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

మార్కెట్ సమస్యలు పరిష్కరించాలి

కాశీబుగ్గ, డిసెంబర్ 14: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు శనివారం మెయిల్‌తోపాటు కొరియర్ ద్వారా వినతిపత్రం పంపించారు. మార్కెట్‌లో వైఫై పని చేయకపోవడం, తగినన్ని వేమెంట్ ఇంటిగ్రేషన్ మిషన్లు, యార్డుల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో రైతుల సరుకులు చోరీకి గురవుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే, యార్డుల్లో పారిశుధ్య పనులు అసంపూర్తిగా ఉన్నాయని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంలో జాప్యం చేస్తుండడం వల్ల చాలామంది కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి రాజీయే రాచమార్గం

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

కక్షిదారుడికి అవార్డు కాపీ ఇస్తున్న జడ్జి రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : కక్షిదారులకు రాజీయే రాచమార్గం అని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ డీ రవీంద్రశర్మ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'జాతీయ లోక్ అదాలత్' నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రవీంద్రశర్మ మాట్లాడుతూ కక్షిదారులు కేసును రాజీ చేసుకోవడం వల్ల వారి సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందని తెలిపారు. పెం డింగ్ కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకు మధ్యవర్తిగా లోక్ అదాలత్ అద్భుతంగా పనిచేస్తుందని కొనియాడారు. అ నంతరం వివిధ కేసుల పరిష్కారానికి మొత్తం ఐదు బెంచ్‌లను ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కి జడ్జిగా రవీంద్రశర్మ, మెంబర్‌గా అడ్వకేట్ చంద్రశేఖర్ వ్యవహరించారు. రెండో బెంచ్‌కి సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, మెంబర్ సీహెచ్ కిరణ్ కుమార్, మూడో బెంచ్‌కి సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, మెంబర్ సంధ్యారాణి, నాలుగో బెంచ్‌కి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జీ శశి, మెంబర్ కవిత, ఐదో బెంచ్‌కి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప, మెంబర్ అడ్వకేట్‌గా రేఖ, స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ (సెకండ్ క్లాస్) డీ వెంకట్రామ్ నర్సయ్య వ్యవహరించారు. జిల్లా వ్యాప్తంగా సివిల్ కేసులు 322, క్రిమినల్ కేసులు 3022, ప్రీ లిటిగేషన్ కేసులు 1648 కలిపి మొత్తంగా 4992 కేసుల్నీ పరిష్కరించి, రూ.1,03, 94,617 నగదును బాధితులకు ఇప్పించారు.

నేడు, రేపు గ్రూప్-2 ప్రవేశ పరీక్ష

జిల్లా కేంద్రంలో 16 కేంద్రాలు ఏర్పాటు : కలెక్టర్

జనగామలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 14 : టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే గ్రూప్–2 ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆది, సోమవారం ఉద యం, మధ్యాహ్నం సమయంలో పరీక్ష జరగనుంది. జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల, నెహ్రూపార్కు ఏబీవీ జూనియర్ కళాశాల, సెయింట్ పాల్స్ హైస్కూల్, వికాస్‌నగర్ గీతాంజలి హైస్కూల్, గ్రేయిన్ మార్కెట్ రోడ్ శ్రీఅరబిందో హైస్కూల్, రైల్వే స్టేషన్ రోడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు), ధర్మకంచ ప్రభుత్వ